పత్తి తూకంలో మోసం చేసిన వారిపై కేసు

విలేకరులతో మాట్లాడుతున్న మధిర సీఐ మధు

ఎర్రుపాలెం, నవంబర్ 21: పత్తి కొనుగోలులో దళారులు తూకంలో మోసం చేస్తున్నారని ఎర్రుపాలెం గ్రామానికి చెందిన మిర్యాల అనిల్‌కుమార్ ఫిర్యాదు మేరకు తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన గొడ్ల కుటుంబరావు, గొడ్ల నర్సింహారావులను అదుపులోకి తీసుకున్నామని మధిర సీఐ మధు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19న ఐదుగురు వ్యక్తులు పత్తి కొనుగోలు నిమిత్తం టీఎస్ 04యుడీ8237 నెంబర్ గల ఆటోలో వచ్చి రూ.6 వేలకు పత్తిని కొనుగోలు చేశారు. తూకం వేసిన క్వింటా పత్తిలో 60 కేజీలు మాత్రమే చూపించడంతో రైతుకు అనుమానం వచ్చి వారితో వాగ్వాదం పెట్టుకున్నారని అన్నారు. తూకం వేసే కాటా మిషన్‌కు కారు రిమోట్‌ను అనుసంధానం చేసి రిమోట్ ప్రెస్ చేయడం వల్ల క్వింటా పత్తి 60 కేజీలు మాత్రమే చూపించినట్లు తెలిపారు. తూకంలో మోసం జరిగిందని రైతు గమనించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతు ఫిర్యాదుతో వాహన నెంబర్ పొందుపర్చడంతో గురువారం ఎర్రుపాలెంలో పత్తి కొనుగోలుకు వచ్చిన వాహన నెంబర్ ఫిర్యాదు చేసిన వాహన నెంబర్ ఒకటి కావడంతో వారిని పట్టుకున్నామని సీఐ పేర్కొన్నారు. తూకం వేసే కాటాకు రిమోట్ ద్వారా మోసం చేస్తున్న విషయం తెలియడంతో వాహనాన్ని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. మోసం చేసిన ఇద్దరితో పాటు, వారితో వచ్చిన ముగ్గురు కొల్లి రాంబాబు, ఎల్లారపు శ్రీను, జవ్వాజి వీరబాబులపై కేసు నమోదు చేశారు. ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. తూకం వేసి కాటాకు రిమోట్ అనుసంధానం చేసిన మెకానిక్ గూడూరు గ్రామానికి చెందిన బడే వెంకటేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వెంకటేశ్వరరావును త్వరలో పట్టుకుంటామన్నారు. రైతులు గ్రామాల్లోకి వచ్చే వ్యాపారులకు అమ్మేటప్పుడు కాటాలను సరిగా చూసువాలని తెలిపారు. సమావేశంలో ఎస్సై వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అబా జనరేషన్ పట్ల దృష్టి సారించాలి: డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

ఖమ్మం సిటీ, నవంబర్ 21: అర్బన్‌లో స్క్రీనింగ్, ఫాలో అప్, అబా జనరేషన్‌లు తక్కువగా నమోదవుతున్నాయని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ కళావతిబాయి అన్నారు. అందుకని వాటి పురోగతిపై వైద్యులు, సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు. అసంక్రమణ వ్యాధులపై అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో కోల్డ్ చైన్, మెయింటెనెన్స్, ఎంసీపీ కార్డులు నింపడం, అందించిన సేవల అప్‌డేషన్ వంటి ప్రక్రియలను సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. అబా జనరేషన్ జరుగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మంచుకొండ పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందూనాయక్ సమీక్షించారు. రోగులకు మెరుగైన సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పీవో డాక్టర్ రామారావు, డెమో సాంబశివారెడ్డి, హెచ్‌ఈవో సత్యనారాయణ, హెచ్‌ఈ మురళి పాల్గొన్నారు.

'అప్పారావు కుటుంబానికి న్యాయం చేయండి'

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 21: అప్పులబాధతో ఇటీవల చనిపోయిన అప్పారావు కుటుంబానికి న్యాయం చేయాలని కూరగాయల మార్కెట్ కమీషన్ వ్యాపారులు కోరారు. ఈ మేరకు హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ కమీషన్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు తోట రామారావు ఆధ్వర్యంలో వ్యాపారులు గురువారం మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యాపారులు గోళ్ల అవినాశ్, పత్తి రవికుమార్, ఏ.వెంకన్న, నర్సింహరావు, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఎలమందల @ యనమదల శివకృష్ణ**, S/O. ఎలమందల @ ఎనమందల **వెంకటేశ్వరరావు @ వెంకయ్య, వయస్సు** : 28 సం॥లు, **నివాసం** : రేమిడిచర్ల, ఎర్రుపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **7** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధి, ఎర్రుపాలెం మండలం, రేమిడిచర్ల గ్రామ పంచాయితి, రేమిడిచర్ల గ్రామములో గల 101.59 చ॥గజములు విస్తీర్ణముగా గల స్థిరాస్తి స్థలము, మరియు ఇట్టి స్థలములో గల ఇంటి నెం. 3-103/A (అసెస్మెంట్ నెం. 207)గా గల ఇంటి యొక్క ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 790.50 చ॥అడుగులు, ఇట్టి ఇంటికి గల కట్టుబడులు, వగైరాలతో సహా **డాక్యుమెంట్ నెం. : 3164/2024** ఆస్తికి హద్దులు : **తూర్పు** : 7 అడుగుల వెడల్పు గల దారి, **దక్షిణము** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర**: యలమందల రామారావు గారి ఇల్లు, **ఉత్తరము** : యలమందల సాంబశివారావు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ నసీమా**, D/O. **షేక్ యూసుఫ్ మహ్మద్ అలీ, వయస్సు** : 21 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 10-89/1, వెంగళరావు నగర్, రోడ్ నెం. 5, అయ్యగారిపేట, సత్తుపల్లి పోస్టు, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, రేజర్ల గ్రామ పంచాయితీ, రేజర్ల గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా రేజర్ల గ్రామంలో వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 749/రు మింజామలె 466.76 చ॥గ॥ల స్థలమునకు సరియగు 390.26 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. : 2020/2021** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : దేశిరెడ్డి నాగిరెడ్డి గారి స్థలం, ఆస్తి కొలత 52.6 అడుగులు, **దక్షిణము** : కనమతరెడ్డి వెంకటరెడ్డి గారి స్థలం, ఆస్తి కొలత 84.9 అడుగులు, **పడమర** : దేశిరెడ్డి మాధవరెడ్డి గారి స్థలం, ఆస్తి కొలత 51.9 అడుగులు. **ఉత్తరము** : గ్రామపంచాయితీ రోడ్, ఆస్తి కొలత 77 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED SECURITY GAURDS

★**హైదరాబాద్‌లో పని చేయుటకు** అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. నెలకు Net Salary: 20,000/- + ESI + PF + సబ్సిడీ క్యాంటీన్ మరియు ఫ్రీ రూమ్ కలదు. వయస్సు: 20-35 సం॥లోపు, 10th పాస్, ఎత్తు: 5.6''. ఈ క్రింది అడ్రస్‌కు గురు, శుక్రవారాలు ఉ॥ 9.30 నుండి సా॥ 6.00 గంటల వరకు 3 ఫోటోలు, సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావలెను. Hotel శ్రీ కల్కి, RTC బస్టాండ్ ఎదురుగా, భద్రాచలం. మొబైల్ నెం: 9848328701 / 9848945273 / 9999669536.

NT-99072

CHANGE OF NAME

★I, **BEJIGAM RAJESH** (OLD NAME) R/o. 2-142, MULAKALAPALLE, MULAKALAPALLI MANDAL, BHADRADRI KOTHAGUDEM DIST-507115, TELANGANA. Changed my name as **BEJAGUM RAJESH** (NEW NAME) S/O. BHADRAIAH.

Kmm

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీరులో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంఘీభావ ర్యాలీకి బీఆర్ఎస్ శ్రేణులు

లగచర్ల గిరిజన రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో గురువారం నిర్వహించి సంఘీభావ ర్యాలీకి మధిర, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కారేపల్లి మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో వారు మాట్లాడుతూ.. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలోని పేద గిరిజన రైతులను భయభ్రాంతులకు గురిచేసి వారి భూములను లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ ర్యాలీలో ఆయా మండలాల బీఆర్ఎస్ నేతలు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. –మధిర/ ఖమ్మం రూరల్/ తిరుమలాయపాలెం/ కారేపల్లి, నవంబర్ 21

ఖమ్మం ర్యాలీలో మధిర నేతలు..

ర్యాలీగా బయలుదేరిన తిరుమలాయపాలెం నేతలు..

నినాదాలు చేస్తున్న ఖమ్మం రూరల్ నాయకులు

కారేపల్లి నుంచి వస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తండ్రికి తల కొరివి పెట్టిన తనయ

మధిర, నవంబర్ 21: కుమారులు లేని కారణంగా ఓ తండ్రికి అతడి కూతురే అంత్యక్రియలు నిర్వహించింది. మధిర మున్సిపాలిటీలోని మడుపల్లి గ్రామానికి చెందిన గుండాల ఏడుకొండలు (64)కు ముగ్గురు కుమార్తెలు. కుమారులు లేరు. కుమార్తెలకు వివాహం చేసి మెట్టినింటిని సాగనంపారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఏడుకొండలు గురువారం కన్నుమూశారు. సమాచారం అందుకున్న కుమార్తెలు ఇంటికి చేరుకొని తండ్రి భౌతికకాయంపై పడి బోరున విలపించారు. అనంతరం అతడి పెద్ద కుమార్తె ఏసుమణి.. చెల్లెళ్లు వెంకటరమణ, ఉషారాణి, కుటుంబసభ్యుల సహకారంతో అన్నీతానై తన తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

'క్షయ నిర్మూలనే లక్ష్యం'

మధిర రూరల్, నవంబర్ 21: క్షయ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీరాజ్‌నాయక్ సూచించారు. మండలంలోని మహాదేవపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని రాయపట్నంలో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూచనలు చేశారు.

పక్కాగా ఆహార భద్రత చట్టం

- **రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి**
- **ఆహార భద్రత చట్టం అమలుపై అధికారులతో సమీక్షించిన సభ్యులు**

మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు

ఖమ్మం, నవంబర్ 21 : ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతిలు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఫుడ్ కమిషన్ సభ్యులు ఆహార భద్రత చట్టం అమలుపై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఆహార భద్రత చట్టం అమలుకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, న్యూట్రిషన్ గార్డెన్ తదితర అంశాల గురించి అధికారులు కమిషన్ సభ్యులకు వివరించారు. విద్య, పౌర సరఫరాలు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సెక్యూరిటీ, ఎస్సీ అభివృద్ధి, గిరిజన, బీసీ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో నిర్వహించే కార్యక్రమాలను కమిషన్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో శనివారం మెనూ ప్రకారం వెజిటేబుల్ బిర్యానీ రావడం లేదని, వారానికి రెండు కోడిగుడ్లు మాత్రమే వస్తున్నాయని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు తక్కువ సైజు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు మెమో జారీ చేసి, తీసుకున్న చర్యలపై 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్ సభ్యులు ఆదేశించారు. జడ్పీ సీఈవో దీక్షా రైనా, జిల్లా అధికారులు సన్యాసయ్య, చందన్‌కుమార్, జి.శ్రీలత, కె.సత్యనారాయణ, సోమశేఖర శర్మ, కే.రాంగోపాల్‌రెడ్డి, డాక్టర్ కళావతిబాయి, జి.జ్యోతి, ఎన్.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణ బాధ్యత పోలీసులదే..

- **మల్టీజోన్-1 ఐజీపీ ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి**
- **ఘనంగా ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్**

మాట్లాడుతున్న మల్టీజోన్-1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి

మామిళ్లగూడెం, నవంబర్ 21: శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఇకనుంచి ప్రజల రక్షణ బాధ్యత తీసుకోవాలని, వారి హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని మల్టీ జోన్-1 ఐజీపీ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణ పూర్తి చేసుకున్న 263 ఏఆర్, సివిల్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) ఖమ్మంలోని సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముఖ్యఅతిథి మల్టీ జోన్-1 ఐజీపీ.. ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో వివక్ష చూపమని.. తమ సేవలతో దేశ ప్రతిష్టను పెంచుతామని శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఐజీపీ మాట్లాడుతూ సమాజానికి అత్యున్నత సేవలు అందించే అవకాశం ఉన్నది ఒక పోలీస్ శాఖలోనేనని, శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు సమాజం పట్ల విశ్వసనీయ పెంపొందేలా ప్రజాసేవకు అంకితమై పని చేయాలని ఆకాంక్షించారు. కాగా.. ఫిబ్రవరి 21న ప్రారంభమైన 8వ బ్యాచ్‌లో రాచకొండకు చెందిన ఏఆర్-92 మంది, రామగుండం, వికారాబాద్‌కు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు-171 మంది శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరడానికి సిద్ధమయ్యారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన రాచకొండకు చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు పి.రఘు, కె.కిశోర్, రామగుండంకు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు జి.ప్రశాంత్, ఎం.నవీకుమార్, డి.ప్రదీప్, బెస్ట్ ఆల్‌రౌండర్ హరీశ్‌లకు ఐజీపీ అవార్డులు అందజేశారు. పోలీసు ఉన్నతాధికారులు నరేశ్‌కుమార్, ప్రసాద్‌రావు, కుమారస్వామి, విజయబాబు, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రఘు, రెహమాన్, రవి, శ్రీనివాసులు, సాంబరాజు, నర్సయ్య, సుశీల్‌సింగ్, పోలీస్ అసోసియేషన్ బాధ్యులు శ్రీనివాస్, డాక్టర్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

మీరు మారట్లేదు.. మాకు అవసరమా..?

- **పెద్దాసుపత్రి యంత్రాంగంపై అదనపు కలెక్టర్ శ్రీజ ఆగ్రహం**
- **ఫార్మసీ విభాగ సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసు జారీ**
- **రోగుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

పెద్దాసుపత్రిలో సిబ్బందిని ప్రశ్నిస్తున్న అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం సిటీ, నవంబర్ 21:'నెల రోజుల సమయమిచ్చా. అయినా పనితీరు మార్చుకోలేదు. మీరూ మారలేదు. మాకు అవసరమా..?' అంటూ జిల్లా సార్వజనీన ఆసుపత్రి అధికారులు, సిబ్బందిపై అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం పెద్దాసుపత్రిని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె.. పలు అంశాలపై అక్కడి యంత్రాంగంపై ప్రశ్నల వర్షం కురిపించారు. వైద్యాధికారులు, సిబ్బంది నుంచి సరైన సమాధానం రాకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత జనరల్ ఆసుపత్రికి వెళ్లి ఫార్మసీని సందర్శించారు. మందులు పంపిణీ చేసిన రోగుల సంఖ్య, స్టాక్ వివరాల్లో తేడాలను గమనించారు. దీంతో ఫార్మసీ సూపర్‌వైజర్ పద్మావతిపై కన్నెర్ర చేశారు. 'గత నెలలో తాను వచ్చినప్పుడు వ్యత్యాసాలను గుర్తించి సరిచేసుకోవాలని చెప్పాను. కానీ పరిస్థితిలో ఏ మార్పూ రాలేదు. మీరు మాకు అవసరమా?' అని ప్రశ్నించారు. అక్కడికక్కడే షోకాజ్ నోటీసు జారీ చేయించారు. అదే విధంగా స్టాక్ బోర్డు చిన్నదిగా ఉన్నందున తక్షణమే దానిని మార్చాలని ఆదేశించారు. అనంతరం రోగులకు అందిస్తున్న ఆహారంపై ఆరా తీశారు. 'ఆసుపత్రిలో ఎన్ని వార్డులున్నాయి? ఎంత మందికి వడ్డిస్తున్నారు? మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నారా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అదే సమయంలో డైట్ ఇన్‌చార్జి ఎక్కడని ప్రశ్నించగా సెలవుపై వెళ్లారని సిబ్బంది సమాధానమిచ్చారు. డైట్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఇన్‌చార్జి సంతకాలు ఎందుకు పెట్టలేదంటూ ప్రశ్నించారు. భోజనం ఎలా ఉందంటూ పలువురు రోగుల వద్దకు వెళ్లి ఆరా తీశారు. తర్వాత సదరం సర్టిఫికెట్ల గురించి మాట్లాడుతూ.. 'లబ్ధిదారులకు ఎన్ని రోజుల్లో సర్టిఫికెట్లు పంపిస్తున్నారు? ఆలస్యం కావడానికి గల కారణాలేంటి?' అని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత అధ్వానంగా ఉందని నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిరను మందలించారు. పనితీరు మార్చుకోవాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. లేదంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాగా, అదనపు కలెక్టర్ శ్రీజ స్వతహాగా వైద్యురాలు కావడం, అన్ని అంశాల పట్ల పట్టు ఉండటం వంటి కారణాలతో ఆమె అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక స్థానిక యంత్రాంగం గజగజ వణికిపోవడం గమనార్హం. ఆమె వెంట మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ రాంబాబు ఉన్నారు.

ఎంసీహెచ్‌ను సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్..

పెద్దాసుపత్రిలోని మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ ఓరుగంటి అనంద్ గురువారం సందర్శించారు. స్థానికంగా ఏర్పాటుచేసిన మదర్ మిల్క్ బ్యాంకును, ఇతర వార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు, ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఇతర వైద్యాధికారులు సైదులు, ఎల్.కిరణ్‌కుమార్, రాంబాబు, బాబూరత్నాకర్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు: కృష్ణమోహన్

సత్తుపల్లి, నవంబర్ 21: నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణమోహన్ అన్నారు. మండలంలోని సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల హెటిరో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్‌లో ఫస్టియర్ విద్యార్థులకు గురువారం క్లాసులు ప్రారంభం కాగా ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. బీఫార్మసీ విద్యకు ఉన్న ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎంపీ, కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదలు వర్చువల్‌గా మాట్లాడుతూ.. బీఫార్మసీ మెరిట్‌తో పూర్తిచేసిన వారికి వందశాతం ఉద్యోగం ఉంటుందని హామీ ఇచ్చారు. కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కొండా రవికుమార్ తదతరులు పాల్గొన్నారు.

'క్రీడల్లో రాణించాలి'

వైరా టౌన్, నవంబర్ 21: విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని జివి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం సీత, గుర్రం సుప్రియ అన్నారు. వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

తల్లిదండ్రుల శ్రమను గుర్తించాలి

తిరుమలాయపాలెం, నవంబర్ 21: తల్లిదండ్రుల శ్రమ విలువను విద్యార్థులు గుర్తించాలని యువత సాధికారిత శిక్షణ నిపుణులు లయన్ మదన్‌మోహన్ అన్నారు. గురువారం తిరుమలాయపాలెం జడ్పీహెచ్‌ఎస్‌లో యువత సాధికారితపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా రాణించి మంచి భవిష్యత్‌కు బంగారు బాట వేసుకోవాలని కోరారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఎర్రుపాలెం, నవంబర్ 21: మండలంలోని పెగళ్లపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. ఏపీలోని విశాఖ జిల్లా, ముషిడివాడ గ్రామానికి చెందిన పిల్లా కిశోర్ (27) తాడుతో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి వద్ద లభించిన ఆధార్‌కార్డు, లైసెన్స్ ఆధారంగా మృతుడి వివరాలు తెలిశాయి. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఆర్కే ఫౌండేషన్ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు.

'డిజిటల్ లైబ్రరీ' ప్రోగ్రాం

కొణిజర్ల, నవంబర్ 21: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తనికెళ్లలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం డిజిటల్ లైబ్రరీ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంప్యూటర్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ రాజేశ్వరి అధ్యక్షతన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ విద్యార్థులకు డిజిటల్ సోర్సెస్, ఈ-రీసోర్సెస్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ నవ్య పాల్గొన్నారు.

యోగా శిక్షణ తరగతులు

ఎర్రుపాలెం, నవంబర్ 21: మండలంలోని మామునూరులో ప్రభుత్వ హో